# తిరుమల తిరుపతి దేవస్థానములు
## హిందూ ధర్మప్రచార పరిషత్తు, తిరుపతి.



# "కల్యాణమస్తు"

## సామూహిక ఉచిత వివాహ మహోత్సవం
**తేది. 7-8-2022 - ఉ॥ 8-07 గం॥ల - 8-17 గం॥ల మధ్య**

* కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారు నిత్య కల్యాణ చక్రవర్తి. తిరుమల క్షేత్రం "నిత్య కల్యాణం పచ్చతోరణం"తో విరాజిల్లే పవిత్ర పుణ్యక్షేత్రం.
* శ్రీవారికి నెలవైన తిరుమలలో కానీ లేదా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ అక్షతలు పొందిగానీ వివాహాన్ని చేసుకోవాలని కోరుకొనే వారెందరో ఉన్నారు. అంతేకాదు భారతీయ సంప్రదాయానికి మూలమైన వివాహ వ్యవస్థ గొప్పదనం తెలిసినా సంప్రదాయరీతిలో చేయించుకోలేని వారెందరో ఉన్నారు.
* ఈ నేపథ్యంలో నిత్య కల్యాణమూర్తి తానే పెండ్లిపెద్దగా జరిపించే **"కల్యాణమస్తు"** కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీకారం చుట్టింది.
* ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా॥వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారి ఆశయాల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా సామూహిక ఉచిత వివాహ మహోత్సవ కార్యక్రమం "కల్యాణమస్తు" నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే ఆరు విడతలలో 45,209 జంటలు కల్యాణ భాగ్యాన్ని పొందారు.
* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి **గౌ॥ శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిగారి** అభీష్టంమేరకు ఈ సంవత్సరం సామూహిక ఉచిత వివాహాలు **"స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సర, శ్రావణ శుక్ల దశమి" ఆదివారం తేది.7-8-2022 ఉదయం 8-07 ని॥ల నుండి 08-17 ని॥ల మధ్య అనూరాధ నక్షత్రయుక్త సింహలగ్న శుభాంశ యందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాకు ఒక కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థానముల కల్యాణ మండపాలలో మరియు ప్రముఖ దేవాలయాలలో "కల్యాణమస్తు"** నిర్వహించుటకు దైవజ్ఞులచే నిర్ణయించబడింది.
* వివాహమునకు కావలసిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, వస్త్రాలు, కంకణాలు మొదలైన వాటిని తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పాదపద్మాల సన్నిధిలో ఉంచి పూజించిన తరువాత సంబంధిత కల్యాణ వేదికల వద్దకు పంపించబడును. వివాహమునకు అవసరమైన అన్ని మంగళ ద్రవ్యాలను, పురోహితులను దేవస్థానం సమకూరుస్తుంది. అలాగే వధూవరులకు వారి ఇరువురి బంధువులకు కలిపి 20 మందికి మించకుండా భోజన వసతి కల్పించబడుతుంది. ఈ కార్యక్రమంలో కల్యాణం చేసుకున్న దంపతుల కోరికలు, ఆశయాలు సఫలం కావడం పరిపాటి.
* పెళ్లినాటికి వధువుకు 18 సంవత్సరాలు పైగా, వరునికి 21 సంవత్సరాలు పైగా వయస్సు నిండి ఉండవలెను. ఆ మేరకు సంబంధిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవలెను.
* ఈ వివాహమునకు సంబంధించిన దరఖాస్తు తిరుమల తిరుపతి దేవస్థానముల వెబ్‌సైట్ www.tirumala.org లో, అన్ని తహసీల్దార్ కార్యాలయములలో కూడా పొందవచ్చును.
* దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిగా పూరించి సంబంధిత తహసీల్దార్‌చే సంతకం చేయించి దరఖాస్తులో తెలియబరచిన పత్రాల నకళ్లను జతపరచి, ఆయా జిల్లాలలోని సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో 20వ తేదీ జూలై 2022 లోగా అందజేయవలెను.
* ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగపరచుకొని శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించడమైనది.

శ్రీవారి సేవలో......................!

**శ్రీ ఎ.వి. ధర్మారెడ్డి,** ఐ.డి.ఇ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి(FAC),
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

**శ్రీ వై.వి. సుబ్బారెడ్డి,**
అధ్యక్షులు, ధర్మకర్తల మండలి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

ఓం నమో వేంకటేశాయ!

## తిరుమల తిరుపతి దేవస్థానములు

## హిందూ ధర్మప్రచార పరిషత్తు, తిరుపతి.

# "కల్యాణమస్తు"

## సామూహిక ఉచిత వివాహమునకు దరఖాస్తు

వధువు ఫోటో



వరుడు ఫోటో

### "వధువు"

1. పూర్తి పేరు ........................................
2. వయస్సు ........................................
3. పుట్టిన తేది. ........................................
4. తండ్రిపేరు ........................................
5. తల్లి పేరు ........................................
6. కులము ........................................
7. గోత్రము ........................................
8. మతము ........................................
9. విద్యార్హతలు ........................................
10. వృత్తి ........................................
11. పూర్తి చిరునామా ........................................
    (గ్రా.).................(మం.)...................
    (జిల్లా)........................................
12. మొబైల్ నెం. ........................................

### "వరుడు"

1. పూర్తి పేరు ........................................
2. వయస్సు ........................................
3. పుట్టిన తేది. ........................................
4. తండ్రిపేరు ........................................
5. తల్లి పేరు ........................................
6. కులము ........................................
7. గోత్రము ........................................
8. మతము ........................................
9. విద్యార్హతలు ........................................
10. వృత్తి ........................................
11. పూర్తి చిరునామా ........................................
    (గ్రా.).................(మం.)...................
    (జిల్లా)........................................
12. మొబైల్ నెం. ........................................

## స్వీయ అంగీకారము

ఈ క్రింది అంశాలు గ్రహించి మేము ఈ వివాహానికి మనఃపూర్వకముగా సమ్మతించినాము.

1. మేము భారతీయ హిందువులము. మాకు శ్రీ వేంకటేశ్వరస్వామియందు పూర్తిగా భక్తి విశ్వాసములు ఉన్నవి.
2. మేము ఇరువురుము హిందూ సంప్రదాయ బద్ధంగా వివాహం 07-08-2022 తేదీన చేసుకోదలచినాము.
3. 31-7-2022 నాటికి వధువు వయస్సు 18 సంవత్సరాలకు పైగా మరియు వరుని వయస్సు 21 సంవత్సరాలు పైగా ఉన్నది.
4. వివాహం రోజుకు మేము ఇరువురుము మేజర్లము. మాకు ఎలాంటి మానసిక దౌర్బల్యము లేదు.
5. మేము సగోత్రికులము కాదు.
6. మా వివాహం ఉభయుల తల్లిదండ్రులు మరియు పెద్దల అంగీకారముతో న్యాయసమ్మతముగా, ధర్మబద్ధంగా, కుదిర్చిన వివాహం. ఇదివరకు మాకుగాని/విడివిడిగా గాని వివాహము కాలేదని హిందూ వివాహ చట్టానికి లోబడే మా వివాహ ఒప్పందం జరిగిందని వ్రాతపూర్వకంగా తెలియజేస్తున్నాము. మా వివాహం సెక్షన్ 8 హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం రిజిష్టరు చేయించుకోవాలనే విషయం మాకు తెలుసును, ఆ బాధ్యత మాదే.
7. పైన తెలియపరిచిన వ్యక్తిగత వివరములను శ్రీవారిపై విశ్వాసంతో ప్రమాణపూర్వకంగా అన్నియు సత్యమని మనఃపూర్వకంగా తెలియజేస్తున్నాము.

8. ఈ కల్యాణం "శ్రీవారి" శుభాశీస్సులతో జరుగుతున్నది కావున, మేము ఈ కల్యాణం స్వామివారి ఆశీస్సులుగా స్వీకరించి, ధర్మబద్ధంగా, న్యాయబద్ధంగా వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తాము.
9. ఈ వివాహం కుదుర్చుకోవడంలో పూర్తి బాధ్యత మాదేనని తిరుమల తిరుపతి దేవస్థానములకు ఎటువంటి న్యాయపరమైన అంశములతో బాధ్యత లేదని తెలియపరుస్తున్నాము.

వధువు సంతకము.......................................... వరుని సంతకము..........................................

వధువు తల్లి సంతకము.......................................... వరుని తల్లి సంతకము..........................................

వధువు తండ్రి సంతకము.......................................... వరుని తండ్రి సంతకము..........................................

సంరక్షకుని సంతకము.......................................... సంరక్షకుని సంతకము..........................................

## వివాహము కుదిర్చిన ఇరుపక్షాల పెద్దలు, వారి చిరునామా మరియు సంతకాలు

1. 1.

2. 2.

గమనిక:
1. వధూవరుల వయస్సు నిర్ధారణ కొరకు స్కూల్ సర్టిఫికెట్ / ఆధార్‌కార్డ్ ప్రతిని జతపరచవలెను.
2. వధూవరుల మరియు వారి తల్లిదండ్రుల ఆధార్ ప్రతిని జతపరచవలెను.
3. వధూవరులు వేర్వేరు జిల్లాలకు చెందినచో,..........................................జిల్లాలో వివాహం చేసుకోదలచినట్లు తెలియజేయవలెను.
4. వధూవరులు వేర్వేరు మండలాలకు/జిల్లాలకు చెందినవారైనచో సంబంధిత జిల్లాలకు చెందిన మండలాల తహసీల్దార్‌లచే ధృవీకరణ పొందవలెను.

## ధృవీకరణ పత్రము

1. పైన తెలియపరచిన వరుడు, వధువు వివరాలు నేను స్వయంగా పరిశీలించినాను. ఇరువురూ హిందూ సంప్రదాయమునకు చెంది యున్నారు. నా విచక్షణ మేరకు ఇది సత్యమని వారిరువురు చట్టపరమైన వివాహ వయోపరిమితి కలిగి ఉన్నారని నిర్ధారించడమైనది.
2. వధువు/వరుడు యొక్క తల్లి మరియు తండ్రి మరణించిన సందర్భంలో ఆ మేరకు క్షేత్రస్థాయిలో విచారణచేసి సంరక్షకునిచే సంతకం చేయించడమైనది.

తహసీల్దార్ :
గ్రామ కార్యదర్శి: మండలం :
జిల్లా :

## OFFICE USE

Sl.No. Cumulative S.No.

Venue Code:

District Code:

Signature of the Nodal Officer of the District of T.T.D.
Designation in T.T.D.

గమనిక: పైన తెలియపరచిన వివరాలను ఆమోదించుటకు, వ్యతిరేకించుటకు తిరుమల తిరుపతి దేవస్థానములు పూర్తి హక్కులు కలిగి ఉన్నది. దేవస్థానముల విచక్షణ మేరకు తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. న్యాయపరమైన అంశాలలో తిరుమల తిరుపతి దేవస్థానములకు ఎటువంటి సంబంధం లేదు.

Printed at T.T.D. Press, Tirupati.—C.50,000—kalyanamastu application form1—(VKS)